గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 హైద్రాబాదు—దక్కన్. REGISTERED No. M. 2185

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర మాఘ బ॥ ౨ బుధవారము (౮ ఫిబ్రవరి ౧౯౨౮) { సంచిక ౭౫

పిట్టల చెలికాడు

(యాత్రికుడు)

పిల్లలు—పిట్టలు

పిట్టలనిన ప్రేమ పిల్లలలో ప్రబలము. వారు వానిని నిజముగ తమ చెలికాండ్రుగా భావింతురు. వాని మాటకు ప్రత్యుత్తరమిత్తురు; తమ కోరికలు దీర్చ వానిని వేడుదురు. అటలాడుటకు వానిని బిలుతురు; పెద్దలుగ సావాస్యనింతురు; దుఃఖ సమయముల లోను, సంతోష సమయములలోను, వాని సాహాయ్యము కోరుదురు. నిజముగా ఆలోచించినచో, ఎంత భూతదయాత్మకుడయిన మహాశయుండైనను, చిట్టి పిల్లలవలె పిట్టలు, జంతువుల యెడ అవ్యాజానురాగము గలిగియుండజాలడు. పిట్ట అందమయినదిగాని, అసహ్యమయినదిగాని వారు పరిగణింపరు. అందువలననే తల్లులు కాకులు, కొంగలు చూపి పిల్లలలాలింతురు. బువ్వతినని పాపను నమ్మింపవలె నెడ, తల్లులు „కాకమ్మకో, పిల్లమ్మకో, మా చిట్టి పాపమ్మకో” యని కాకి, పిల్లులతో వంటి పిల్లల నొకటిగా జేర్చి, వారిలో వారికి పోటీ బెట్టి, వారి కార్యముల నెఱవేర్చుకొందురు. ఈ ప్రేమ బాలుడు పెద్దవాడయిన కొలది, క్షీణించి, తుదకు లోపించుపోవును.

పతంగ మిత్రుడు—జాక్ మైనరు

జాక్ మైనరు విషయమున, పక్షులయెడ తన చిన్ననాటి ప్రేమ లోపించక, నానాటికి వృద్ధిపొందెను. ఈతని చరిత్ర కథనోద్యమయినది. ప్రప్రథమమున ఈతడు కుటుంబ పోషణకు, కట్టెలమ్మి, పిట్టలమ్మి, లేక వీధుల వెంబడి తిరుగుచుండు వికారి బాలుడు పిట్టలను ఉచ్చులతో బట్టియు, షికారు చేసియు, వానిని అమ్ముకొని, జీవించుచుండెను. కాని యిట్టి జీవిత మందలి యేదియో ఒక ఘటన యాతని భావవైఖరిని పూర్తిగ, ఒక్కుమ్మడి మార్చివైచి, యాతని జీవిత విధానమున నొక నవీన యుగమును దెచ్చిపెట్టినది. పతంగ హంతకుడు, పతంగ రక్షకునిగ మారిపోయెను. కెనడా దేశమున ఒంటారియోలో కింగ్స్విల్ ప్రాంతమున ఒక విహంగ శరణాలయమును స్థాపించి, దాని పోషణమును, తన జీవనోపాధిగను, ఇటికలు, యింటి పెంకులు, కొలిమిపనులు చేయుటకు గమంగను

శుభవార్త ప్రచారము

ఈ శుభవార్త పతంగ ప్రపంచమున అచిరకాలమున నలుగడల ప్రాకెను. తమ పర్యటనలలో ఈ శరణాలయమున నొకటి రెండు దినములు ఆగి, సేదదేరి, మరల తమ దారి నేగు పిట్టలంతయు ఈ వార్త పిట్టలన్నిటిలో నలుకొనెను. క్రమముగా పిట్టలు పుట్టలుగా నెట్టి భయభీతులు లేక రాకపోకలు ప్రారంభించెను. ఒక్క ఉదాహరణము జూడుడు. ౧౫ సంవత్సరముల క్రితము ౧౫ బాతులు తమ మార్గమున బోవుచు ఇచట బసచేసెను. మరుసటి సంవత్సరము ౪౦ బాతులు వచ్చెను. ఈ సంఖ్య క్రమముగా వృద్ధిపొందెను, నేడు ౨ వేల మొదలు మూడు వేల వఱకు బాతులు ప్రతి ఆరు మాసముల కొకమారు ఒక ప్రాంతము నుండి యింకొక ప్రాంతమునకు పక్షుల గుంపులు వలసపోవునెడ, యీ శరణాలయమున కొలది దినములు బసచేసి, బడలిక దీర్చుకొని తమదారిని బోవుచుందురు.

శరణాలయము

దీనిని మైనరు స్వయముగా, ప్రతి చిన్న విషయము నాలోచించి శ్రద్ధగొని నిర్మించి యున్నాడు. ప్రతి జాతి పిట్టకు సౌఖ్యకరముగా నుండునటులను, వానికి శాంతి ప్రోత్సాహకరముగను, వివిధములగు ఏర్పాటులు గావించి యున్నాడు. దీనికై రెండు వందల ఎకరముల భూమిని ప్రత్యేకించియున్నాడు. చెట్లు, ప్రాకుడు తీగలు, తదితర గింజల పొదలను నాటియున్నాడు. పది ఎకరములలో, పొడుగు పైరు వృక్షములతో పిట్టల విశ్రాంతికై ఏర్పాటుచేసి, పిల్లులు, నక్కలు, గుడ్లగూబలు, మున్నగు వాని హింసనుండి సంరక్షించ నొక దట్టమగు కంచెను కట్టియున్నాడు. ఇది ౭౦ అడుగుల మందము గలిగియున్నది. ఈ కంచెకు లోపల స్వయముగ నాటి పెంచిన కొమ్మలను, అడ్డముగను నిడివిగను నరికి, పెంచి, జాగరూకతగా, మనుజుల కేగాని లోపల పోవుటకు వీలు లేనంత దట్టముగ జేసెను. దూరమున నున్న నొక స్వచ్ఛమగు జలపాతము నుండి పైపుల ద్వారా నీరు తెచ్చి, జలవిహంగముల కొఱకొక పెద్ద సరస్సు తయారు చేసెను. దీని చుట్టు కూడ, పక్షులకొఱకై చెట్టుపుట్టలతో కంచె గట్టియున్నాడు. వేలకొలది పక్షులీ శరణాలయమున స్వేచ్ఛతో సుఖముగ విహరించుచుండును.

ప్రేమ నిష్ఫలము కాబోదు

శరణాలయము విజయమునకు తత్స్థాపకుని యపారమగు ప్రేమయే కారణము. ప్రేమ ఎన్నటికిని నిష్ఫలము కాజాలదు. పూర్వము భారత దేశమున మునుల ఆశ్రమములలో సింహములు, పులులు మున్నగు క్రూరమృగములు తమ క్రూరస్వభావముల మాని లేళ్లు, దుప్పులతో కలిసి మెలసి, నివసించుచుండెనని మనము వినుచుందుము. చిన్నప్పటి నుండి అపారమగు ప్రేమతో, వివిధ తరగతుల మృగముల నొకచోట జేర్చి, సాకినచో, ఆయా జంతువులు తమ నైజక గుణముల సహితము వర్జించి, అంతరంగము నందు అహింసా గుణముల నలవరచుకొనును. ఇదియే శరణాలయమున కూడ జరుగుచున్నది. అనేక పక్షులు, ఎచ్చటనో, వేటగాండ్ర వలన దెబ్బలు తిని, అతిప్రయాసముతో ఎగిరి వచ్చి మైనరు కొట్టమీద బడి యాతని సంరక్షణ

ము గోరుచుండును ఆతడు వానినతి జాగరూకతతో కాపాడి, మందుపెట్టి బాగుచేసి, పంపుచుండును. అట్టి కుంటి పిట్ట యొకటి చేతికి చిక్కెను. అది కాళ్లు విరిగి, ఎటులనో కష్టపడి, ఎగురుచు వచ్చి యాతని గాళ్లపై బడెను. ఆతడు దాని కాళ్లకు మందుపూసి, పుల్లలను కట్టి బాగుచేసి విడిచెను. మూడు సంవత్సరముల వఱకది తన మందతో శరణాలయమునకు వచ్చుచు పోవుచుండెను. తుదకు ముసలితనముచే శక్తులుడిగి సంవత్సరము శరణాలయములోనే నిలిచిపోయి, చెప్పరాని ప్రేమతో ఆతనిని చూచుచు నుండును.

పిట్టలభాషలు తెలిసికొనుచేమో!

ఇట్లు పక్షులకీతని యందు చెప్పరాని కొంత నమ్మకముగలదు. ఈతనికి వానిపట్ల అపారమగు ప్రేమ గలదు. ఈ మహోన్నత సానుభూతిగాంచి కొందఱు ప్రజలీతనికి పక్షిజాతి భాషలు వచ్చునందురు. ఇత డొకనాడు నిజముగ, పైనున్న పక్షుల, ఓడలోనుల గానములను సులభముగ గ్రహించగలుగు చున్నట్లు

పక్షుల సంచార వార్తలు

గతమువది సంవత్సరముల నుండి జాక్ మైనర నొక నూతన పద్ధతిని ప్రవేశపెట్టెను. శరణాలయమున కేతెంచు దిన యనేకపిట్టల కాళ్లకు ఆతడు వ్రాసిన ఎల్యూమినియము బిళ్లలకట్టి విడుచుచున్నాడు. అట్టి పక్షులను పట్టుకొనినచో, చంపినచో ఆబిళ్లలను తనవద్దకు పంపివేయ వలెనని అందు చేసుకొని యున్నాడు. ఈ బిళ్లలవలన పక్షుల సంచారపు వార్తలీతనికి తెలియుచుండును. ఆరేడు సంవత్సరముల సంచారము తర్వాత కొన్ని పక్షులు తిరిగి యీ శరణాలయమునకు వచ్చుచుండును.

దేవ దూతలు

ప్రాజెంయములకు క్రైస్తవమత సూత్రములకే పిట్టల ద్వారా వ్యాప్తి నొందుచున్నాడు. కొన్ని పిట్టల కాళ్లకు బైబిలు గ్రంథములోని, సూత్రములు వ్రాసిన బిళ్లలుకట్టి విడుచుచున్నాడు. ఈ మాదిరి విహంగ బోధకులు చేయుచున్న మేలుగూర్చి యనేకులు నిత్యము తెలియుచుండును. కాని ఒకటి రెండు యద్భుత సంగతులు జరిగియున్నవి. అర్కాన్సాసు రాష్ట్రమున అందరిచే నిరసింపబడి బహిష్కరింపబడుచున్న త్రాగుబోతొకడొక పిట్ట నొకదానిని జంపెను. దానికి గట్టియున్న బిళ్లపై "అతడు (క్రీస్తు) నిన్ను ప్రేమించుచున్నాడు" అని వ్రాసియుండెను. అది చదివి, గూలనాతడ నెన్న ఈశ్వరుడు ప్రేమించు చున్నాడని దివ్య సందేశము అతని జీవనమును పూర్తిగ మార్చివేసెను. నాటినుండి యాతడు సన్మార్గ వర్తియై యమూల్యమగు ఆబిళ్ల పంపుకొన్న వెలనిమ్మని ప్రార్థించుచు, జాక్ మైనరకు వ్రాసెను.

ఇంకొక కథకూడ గలదు. ఒక రాష్ట్రమున నొకనాడు నీగ్రోబాలుర కొందఱు తమ ఫాదిరితో వేటకు బోయిరి. ఆ ఫాదిరి మొట్టమొదట ఒక అడవి బాతును షికారు చేసెను. ఆబాతు కాలికొక మత సూత్రము వ్రాసిన బిళ్లయుండెను. అదిగాంచి యా ఫాదిరి "ఇది ప్రభుని (క్రీస్తు) దూత" యని బల్కెను. నాటినుండి యా నీగ్రోజాతిలో నొక యద్భుతమగు ప్రబోధము ప్రారంభమయ్యెను. ఈ గాథ కొలమ్ జాక్ మైనరకొక జాబువచ్చెను.

జీవరక్షణ శాసనము

జాక్ మైనరు కృషిఫలించి, అమెరికా, కెనడా ప్రభుత్వముల వారికి వలసపోవుచున్న వివిధముల పక్షులనుండల సంరక్షణమునకై కొన్ని శాసనముల చేయించెను. దీనివలన అంతరించుచున్న అనేక పక్షుల సంతతులు నిలుచుచున్నవి. ఈతడు "పక్షి విజ్ఞానము" అనునొక పుస్తకమును, పక్షుల నడకలను, అలవాట్లను, వేర్పఱచుచు వ్రాయుచున్నాడు.

రాజకీయ పరిజ్ఞానము

కే. రాములు

ఆధునిక ప్రపంచమున మానవుని ప్రవృత్తి కొన్ని యుగములబట్టి, రాజకీయ వ్యవహారములపై ప్రసరించి యున్నది. ఈ యాదేశమననేల, సమస్త నాగరక దేశములందును రాజకీయమునకే, ఎక్కువ ప్రాముఖ్యత నొసంగబడుచున్నది. కొన్నికొన్ని పట్టణములందు, ఉపన్యాస వేదికపై వ్యాసంగమున నున్న రాజకీయ మిప్పుడు పల్లెటూరి కుటీరమందుండు నొక రాటమున క్రియారూపము దాల్చినది. దీని శుభాశుభముల గురించిన తర్క వాదములు కాలహరణమునకు గారణములు.

మానవుడు పుట్టినది మొదలు గిట్టువరకు, ఎన్నియో యవస్థల దాటవలసి యుండును. మరియు, ప్రతి యవస్థయందును వానికి కొన్ని ప్రత్యేకావసరములుండి తీరును. ఆ యవసరముల నిర్వర్తించుకొనుట కాతనికి తన సర్వశక్తుల ధారవోయునట్లు ప్రకృతియే యాతనిని నిర్బంధపెట్టుచుండును. కావున మానవుల అవసరపూర్తికి రాజ్య పరిపాలన మెట్లుత్తరవాద మొసంగునో, మనకందరికి రాజకీయ పరిజ్ఞానమెట్లు అత్యవసరమో, అనివార్యమో, మనము విచారింపవలసిన విషయము:

మనలో కొందరికి రాజకీయమన్న ఒడలు ఝల్లుమనును. ఇది, అపాయకరమనియు, ఉన్మత్త ప్రలాపమనియు వారి యభిమతము. కాని విప్లవ రాహిత్యమగు, విశుద్ధ రాజకీయ పరిజ్ఞానము వలన మనకేల జడియవలయునో వారికి తెలియకున్నది. రాజన నెవ్వడు, రాజ్యమననేమి, రాజ్య పరిపాలన యనగేట్టిది మొదలగు కొన్ని అత్యవసరములగు విషయముల దెలిసికొన జాలనివాడు నిజముగా కూపస్థ మండూకతుల్యుడు. భారత దేశమున, హైందవ మతానుసారము, రాజ్యాంగము గూడ నొక మతాంగమై యున్నది. వేదాధ్యయన మొనరించి, తద్రహస్యముల గుర్తెంగి, సన్యాసులై, పర్వత ప్రాంతములందలి ప్రకృతి వైచిత్ర్యముల వీక్షించుచు, తన్మూలమున దైవత్వమును బడసిన పూర్వపు మన ఋషులే, మనకు శాసన నిర్మాతలై యుండిరి. కాని ఇప్పుడు కొండొక కారణమున, ఆపద్ధతి, అమలులో లేదు. రాజ్యము, మతము, అనునవి యిప్పుడు రెండు భిన్న ధ్రువములుగ బరిణమించినవి. ఏదెట్లున్నను, రాజ్యాంగమందు జోక్యము గలిగించుకొనుట మానవుని జన్మహక్కు. అట్లు చేయజాలనివాడు తనహక్కులను గోల్పోయిన వాడగును.

ఒక భూభాగమందుండు ఒక మానవ సంఘము నకుగల అవసరములను, హక్కులను ప్రతిఫలాపేక్ష రహితులై, కాపాడుటకు నిర్ణయింపబడినవాడు, రాజు. మానవ సంఘమున కితడు తల్లిదండ్రి వంటివాడు. కావున, దేవుని తరువాత దేవుని వంటివాడు(?). తల్లిదండ్రులు తమ బిడ్డలను కేవలము ప్రేమకొరకై ప్రేమించెదరు. బిడ్డలకేమాత్రము క్షోభము గల్గినను, మాతాపితరులెట్లు ఉత్తరవాదులో, యట్లే ప్రజకొంతమాత్రము యిబ్బంది గలిగినను రాజ్యమే యుత్తరవాది. అయితే, రాజనబడు నొక వ్యక్తినే పట్టుకొని ప్రాకులాడిన లాభములేదు. రాజుతోపాటు రాజ ప్రతినిధులు గూడ ఉత్తరవాదులే యను విషయమును మరవరాదు. రాజ ప్రతినిధులు రాజాజ్ఞను శిరసావహించియు, ప్రజాక్షేమమును గోరవలసి యుందురు. తద్వ్యతిరేకముగ ప్రవర్తించువారు రాజాగ్రహమునకు పాత్రులగుటయేగాక, ప్రజల అసంతృప్తికి గురియై, తత్ఫలమును ఇహపరములందు బడయగలరనుట సత్యపూరితము. కావుననే, ఎట్టి యసంతృప్తికి తావీయక, సమయ సందర్భముల ఒట్టి(?), శాసనముల నిర్మించుట, శాంతిని నెలకొల్పుట, రాజ్య పరిపాలనా మహా మంత్రములోని ముఖ్యాంశము. శాంతి స్థాపనమునకు రాజశాసనములే కారణము అగుటచే, అశాంతి ప్రబలినప్పుడు, ప్రజ యిట్టి యశాంతిని రాజ్య పరిపాలనా లోపమున కారోపించుట స్వాభావికము.

ఇంక ప్రజలెట్టి విషయమున, ఉత్తరవాదులు? వారి విధ్యుక్త ధర్మములెట్టివి? మాతాపితలకు సముడగు రాజు పట్ల సర్వకాల సర్వావస్థలయందును, భక్తి యుక్తులై, హితచింతకులై, యుండుట ప్రజలయొక్క ముఖ్యవిధి. ప్రజావ్యతిరేకముగ ప్రవర్తించుట కేవలి(?) ప్రజల కారణము లావిర్భవించిన యెడల, రాజ్య పరిపాలనమే తిరిగి జవాబు దారియని యెరుగ వలయును. దుగ్ధ ప్రాప్తికై శిశువు తల్లియాకము(?) చేయునట్లు, అవసర పూర్తికై ప్రజ రాజును తల్లియొద్ద(?) చేరవలసి యుండును. కావున రాజ్య పరిపాలనా యంత్రమును సరిదర్శించు(?) సారముగ ప్రజావసరముల వైపు త్రిప్పజాలదుగాక మనము రాజ్యాంగములో జోక్యము గలిగించుకొనుట యని యందుము. కాని భక్తి విశ్వాసముల దాటిపుచ్చి, అహితేచ్ఛా మానసికముల గనపరచుచు, అవసరములకు జగడములకు గాలు ద్రవ్వువారు, ఇహమున రాజాగ్రహమునకు పాత్రులగుటయేగాక, మరణానంతరమును, వారివారి ధర్మముల ప్రకారము, రాజద్రోహపు శిక్షకు గురియగుదురు. కావున ఏదేశమున, రాజు ప్రజలతో, ప్రజ రాజుతో లీనమై యుందురో, ఆదేశమే సర్వతో ముఖముగ మంగళకరమై, యలరారు చుండును. దేనియెడ(?), పాలకులకు పాలితుల పట్లనెట్టి బాధ్యత గలదో, పాలితులకు పాలకుల పట్ల నట్టి బాధ్యతయే గలదు.

పాలితుల బాధ్యతా సమస్య సందర్భమున, ఇంకొక విషయముగూడ దెలిసికొనవలసి యున్నది. సాధారణముగ, పాలితులు తమ్ము పాలకులనుండి వేరుగ భావించుదురు. అది యనుచితము. అస్వాభావికము. ప్రజ శరీరమువంటిది రాజు శిరస్సువంటివాడు. అట్టితరి, ప్రజ రాజునుండి వేరుగ దలంచుటకు గారణమేలేదు. మనమొక సామాన్య మానవునితో "నీకు రాజ్యముతో నెట్టి సంబంధము గలదు" ని ప్రశ్నించితిమేని, వాడు విపరీతమగు సమాధానము చెప్పును. వాడు కేవలము నిస్సహాయుడనగను, ఆరాజ్యము రాజనబడు ఒక వ్యక్తికి జెందినదని భావించును. కాని, "ఈరాజ్య పరిపాలనయందు బాధ్యతగల వారలలో నేనుగూడ నొక్కడను" అని యొక్క చెప్పజాలడు. ఎంతవరకు ప్రజలలో నిట్టి విశ్వాసము జనించదో, అంతవరకు వారు తమ రాజ్యముపట్ల నిజమైన ప్రీతి చింతలు(?) గాజాలరు. పరమ పవిత్రమగు ఈ విశ్వాసము కేవలము ప్రజకేగాక రాజ ప్రతినిధులకు గూడ నుండి తీరవలయును. అట్టి విశ్వాసము లేని ప్రతినిధులు ప్రజా ప్రాతినిధ్యమునకు అనర్హులని భావము.

ఒక రాజ్యమందలి ప్రజ నాగరక దశయందుండవలయునన్న, ప్రజలను విద్యావంతులుగ జేయుట చాలవరకు ప్రభుత్వపు విధి. కాని, అవిద్య యెట్టిదై యుండవలయును? తనకు దాను మేలొనర్చుకొని, తోడి సోదరులకు మేలొనగూర్చుచు, ప్రభుత్వమునకు రాజ్యాంగ విషయములలో చేయూత నొసంగుట కవకాశము గలిగించునదై యుండవలయును. ఈ యుద్దేశము ముఖ్యముగా, మతవిద్య, పరిశ్రామిక(?) విద్య, న్యాయశాస్త్రములవలన నెరవేరును. ప్రభుత్వమిప్పట్టి(?) ప్రత్యేక శ్రద్ధవహించవలసి యుండును. తమ తమ, మతముల సంరక్షించుకొనుట ప్రజల కెట్లు విధియో తమ పాలనయందున్న ప్రజయొక్క మతముల సంరక్షించుట పాలకుల విధి. అవసరమైనప్పుడు దీనివిషయమున, ప్రభుత్వపు సాయము గోరవలసి యుండును గనుక, ఇదిగూడ రాజకీయములో నొక యంశము.

సాధారణముగ, నొక రాజ్యములోని ప్రజ కేవలమొక్క జాతికే చేరినదై యుండదు. వివిధ జాతులవారు, వివిధ మత సాంప్రదాయములవారు నుండుట తటస్థించినది. అట్టితరి, ఆరాజ్యధురంధరుడు ఏదైన నొక్క జాతికే, ఒక్క మతమునకే చేరియుండును కదా. ఇట్లుండియు, వివిధ మతములపట్ల సమాన భావముగలవారై మెలగుదురు రాజులు. అనగా, హిందువులలో హిందువులై, మహమ్మదీయులలో మహమ్మదీయులై, క్రైస్తవులలో క్రైస్తవులై మెలగుదురు. ప్రజగూడ, మతవిషయమై కొంత యభిమానము మానితమలో దాను సఖ్యభావము గలిగి, రాజును సమాన దైవముగ భావించవలసి యుందురు. ఏ భూభాగమున నిట్టి సఖ్యత, నిట్టి సహనము, మూర్తీభవించి యుండునో, ఆభూభాగము భూతలస్వర్గము.

అసలు ప్రజలలో అంతఃకలహములేల గలుగుచుండును? దీనికి సమాధానము, ప్రజలలో మతపరిజ్ఞానము లేమియే! మత పరిజ్ఞాన శూన్యత, మొదలు అసహన రూపము దాల్చి, రానురాను పరస్పర సంఘర్షణగ బరిణమించును. అరిష్ట దాయకమగు ఈ సంఘర్షణను దొలగించుటకై, పాలకవర్గము, వివిధ మతముల వారికి, వారివారి మత రహస్యముల బోధించుటకు ప్రత్యేక శ్రద్ధవహించక తప్పదు. పాలకులొక వేళ మౌనభావము వహించినను, పాలితులీ విషయమై ప్రభుత్వపు శ్రద్ధ మరల్ప జూచుట వారివిధి. ఈ హక్కు వారికిగలదు. ఏలనన మానవుడు తన మత రహస్యముల నెరిగినవాడే కాని సార్థక జీవియై మొదలు తనకు, తన మతమునకు, పిదప తన రాష్ట్రమునకు నిజముగ మేలుచేయ సమర్థుడు కాజాలడు. ఇంట గెలిచి రచ్చ గెలువవలయును గదా. మత పరిజ్ఞానమే మానవుని వివిధ సాంప్రదాయ సమన్వితమగు, తన దేశమును

ప్రేమించుచున్నట్లు చేయును. అయితే ప్రప్రథమమున, తన కుటుంబమును ప్రేమించుట మానవుని జీవితములోని మొదటిమెట్టు అయినను, క్రమ క్రమముగ తన సంఘమును, తన జాతిని ప్రేమించుట రెండవ మెట్టు నాగరకతా సౌధపు పరిభాగమున ప్రవేశించవలెనన్న జాతి, మత, ద్వేష, విరుద్ధతలేక, సకలమానవ సౌభ్రాతృత్వము గలిగి యుండవలయును. ఏ మానవుడు తన జీవితమందిట్టి యున్నత దశనొందగలడో వాడు జీవన్ముక్తుడు. వానికిగన్న రాజ్యమే, రాజ్యము.

పాశ్చాత్యమిక విద్యలను రాజ్య తంత్రములను గొప్ప ప్రాముఖ్యతి గలరు ప్రజలు సుఖజీవులై, స్వాతంత్ర్య జీవములుగల వారగుటకు పరిశ్రమలుకూడ నెక్కువగ దోడ్పడును. ప్రజ, ఈ విషయమును గుర్తించి ప్రభుత్వపు శ్రద్ధను మరల్పుమందు వలయును. ఈ హక్కు వారికి సంపూర్ణముగ గలదు.

ఇంక న్యాయశాస్త్రాధిపత్యావసరము ప్రభుత్వము తన ప్రజను శాసనముల మూలమున పరిపాలించునన్న విషయము మన మెరుగనదే. శాసనము లనగా నేమి? ప్రజాభిప్రాయము ప్రకారము వారి యవసరముల బూర్తి చేయుటకు—వారిహక్కుల గాపాడుటకు నిర్ణ[illegible]ంచిన రాజాజ్ఞ కావని మనకందరకు తెలియును. ఈ శాసనములు రాజాంగీకారము బడయుటకు బూర్వము రాజ ప్రతినిధులచే ప్రజా ప్రతినిధులచే, శాసన సభలందు చర్చింపబడును. ఈ చర్చలందు ప్రజల హక్కులతో బాటు, ప్రభుత్వమునకుగూడ హాని కలుగకుండ జాగ్రత్త పుచ్చుకొనవలెను. ఈ విధముగా, రాజ ప్రతినిధులపైనను ప్రజా ప్రతినిధులపైనను సమానముగా నున్నది. కావున నే, ఈ మహాభారము వహించు ప్రతినిధులు న్యాయశాస్త్ర పాండిత్యము గలవారై యుండవలయును. ఇందులో నొక్కొక్కరు న్యాయశాస్త్రము నభ్యసించి, రాజ శాసనముల గుర్తెరిగి, ప్రజా వాదులై, ప్రభుత్వమునకు రాజ్యాంగ విషయములలో చేయూత నొసంగునట్టి శక్తిసంపన్నులై యుండవలయును. ప్రజా నాయకత్వమునకు, ఆత్మాభిమానము ప్రభుభక్తి, ఫలాపేక్ష రాహిత్యము—ను అత్యావశ్యకము. ఈ సందర్భమున, ఇప్పటి న్యాయశాస్త్రజ్ఞులు, ఒకవాడు జనసేవానిరతులై, రాజభక్తియుతులై, ఆత్మాభిమానయుత, సకలమానవ సౌభ్రాతృత్వముగలిగి తమ దేశమును, ఉద్ధరించి యుందురని విశ్వసింపబడి యున్నది. ప్రస్తుతము, ప్రజావాదులు అందరొకప్పటి న్యాయవాదులే కదా!

నిజాం రాష్ట్రమున ఆంధ్రోద్యమము

గడచిన (౨౫) సంవత్సరములలో నిజాం రాష్ట్రమునందలి మన ఆంధ్ర దేశమున బయలుదేరి వ్యాపించిన ఈ యుద్యమము దేశ సోదరులకు తెలిసియే యున్నది. మనము విద్యా వైజ్ఞానిక విషయములకు సంబంధించిన యొక విరహాయమగు సఖ్యమును ఆరంభించి యుంటిమి. ఇది గ్రంథాలయముల స్థాపనతో ప్రారంభమయ్యెను. ఈ క్రొత్త గ్రంథాలయములు ఆంధ్ర జన సంఘముల యాజమాన్యమున జరుపబడుచుండినవి. రాష్ట్రమున సుమారు (౫౦) సంఘములను నెలకొల్పితిమి. వీనికి పరస్పర సంబంధము కల్పించుటకు కేంద్రసంఘ మొకటి యావశ్యకమని తలచి యుక్తకాలనియమములకు లోబడి జరిగిన గ్రంథాలయ సభల సమావేశమునందు ఏర్పరచితిమి.

[illegible] తారీఖున హైదరాబాదునందు మొదటి కేంద్రసంఘ సమావేశము జరిగెను. తరువాత రెండవ సమావేశము నల్లగొండలోను మూడవ సమావేశము మధిరలోను జరిగినవి. ఈ సమావేశ సందర్భమునందు స్థానిక గ్రంథాలయ వార్షికోత్సవములకు, విద్యా విషయకములగు నితర మహాసభలకు సమావేశము లయ్యెను. మధిరలో మొదటి గ్రంథాలయ మహాసభ జరుపబడెను. ఇందుమూలమున మన రాష్ట్రములోని ఆంధ్ర గ్రంథాలయముల ప్రతినిధులు పలువురు పాల్గొనిరి. ఈ విధముగ గ్రంథాలయోద్యమము వ్యాప్తి చెందెను.

ఇదిగాక కేంద్రసంఘము పక్షమున ఉద్యమ ప్రచారకులు వెడలి దేశము నందలి వివిధ ప్రాంతముల విద్యా విషయములందుపన్యసించి జనులను ప్రబోధపరచిరి. కేంద్రసంఘము పక్షమున పరిశోధక శాఖ యేర్పడి పురాతనములగు శాసనములను పెక్కింటి కొలది సంపాదించి ప్రకటించుచున్నది. అముద్రిత గ్రంథము లెన్నియో సేకరింపబడియున్నవి. ప్రస్తుతము లేకపోయిన వీనిలో నెన్నియో ప్రకటింపదగిన యమూల్య గ్రంథములు కలవు. ఆంధ్ర విద్యార్థులకు బంగారు పంచి పతకములతో సన్మానించుట జరిగినది. ఒక విద్యార్థిని చిత్ర లేఖనమున నిపుణునిగా జేయించ బడెను. నిజాం రాష్ట్రములోని ఆంధ్రుల స్థితిని దెలుపునదొకటియు వారి యభివృద్ధి మార్గముల బోధించునదొకటియు రెండు పుస్తకములు చిన్నచిన్నవి ప్రకటించి వేలకొలది యమ్మబడినవి. నిజాం రాష్ట్రముయొక్క జన పరిగణనమును గూర్చినయొకొన్ని పుస్తకము చాల ఉపయోగకరముగ నొక దేశాభిమానిచే వ్రాయించి చక్కగా ప్రకటింపబడినవి. ఈ విధముగు సేవ చేయబడినది. ఇట్టి కార్యము లింకను ఎన్నియో జరిగినందున దేశమునందొక ప్రబోధము కలిగి ఆంధ్రులు తమ ప్రాముఖ్యతను, దేశాన సరములను, తెలిసికొన గలిగిరి.

అయినను కొన్ని కారణముల వలన (వానిని తెల్పనవసరము లేదు) సూర్యాపేట నల్లగొండలలో జరుప నిశ్చయించిన సభలకు ప్రభుత్వమువారాపిన తరువాత మన యుద్యమము కొంత చల్లబడినది. జనులకు గ్రంథాలయోద్యమము గూర్చి కొంత జంకు కలిగినట్లు కానవచ్చినది. కాని సభల నాపుట యనునది అధికారుల పొరపాటనియు, నల్లగొండ జిల్లా స్థానిక భాజమున కట్టి యధికారమే యుండదనియు హైకోర్టు న్యాయమూర్తుల ఇటీవల తీర్మానించి ప్రభుత్వ గౌరవమును కాపాడియున్నారు. ఈ తీర్మానము వలన మనోభావత నహించిన ప్రభువుగారి ప్రజను విద్యా విషయక సభలకు ఏమాత్రము ప్రతిబంధకము లేదని స్పష్టమైనది.

పైన చెప్పిన కారణము వలన కేంద్రసంఘ సమావేశములకు ఇతర స్థలముల వారు అహ్వానించరైరి. గ్రంథాలయ సభలు జరుపుట తగ్గెను. అందువలన మన ఉద్యమము నిద్రపోవుస్థితికి వచ్చినది. బెంగాలు మొదలగు ఇతర ప్రాంతములలోను, మన సంస్థానములందును దేశ హితకార్యములందు, వృద్ధి మార్గమునందున్న ఈ కాలమున మనము వెనుకబడి యుండిపోవుట మన ప్రతిష్ఠకు విచారకరమగును. మన రాష్ట్రములోని తక్కిన ప్రాంతముల వారికంటె ఎక్కువ కాంతివంతమగు పూర్వ చరిత్రము గల ఆంధ్రులు మనము విసుగ్రామంలను కాకూడదు. మనము మేల్కొని, దేశమును మేల్కొల్పి, విద్యను విజ్ఞానమును దేశమున వ్యాపింపజేయవలయును.

కనుక ఆంధ్ర సోదరులును, ఉద్యమాభిమానులును యింతకంటె దయచేసి పనిచేయవలెనని యుద్దేశించి కేంద్రసంఘముయొక్క చతుర్థ సమావేశము [illegible]లో జరుప వలయును. రెండవ గ్రంథాలయ మహాసభ సమావేశము కావలయును. రాబోవు ఎండకాలపు సెలవులలో దేశము నందలి పలువురు యువకులు గ్రామములకు బోయి పూర్వమువలె ఉపన్యాసములు, సభలు జరిపి జనులయందు చల్లారిన యుత్సాహమును పునరుజ్జీవింపవలయును! ఆంధ్ర యువకులారా? లెండు! లెండు! దేశ కార్యమునకు కంకణబద్ధులుగండు!!

ఆంధ్ర జనకేంద్ర సంఘము "ఆంధ్ర కుటీరము" హైదరాబాదు	మాడపాటి హనుమంతరావు కార్యదర్శి

దేశమంతటను సంపూర్ణ బహిష్కారము

వివిధ విషయములు

కలకత్తాలో హర్తాళ్లు

కలకత్తాలో సంపూర్ణముగ హర్తాళ్ జరిగెను, బజారులు, గుత్తాయములు, మున్సిపలు మార్కెట్లు మూయబడెను. బగ్గీ లాగ పోకలుకూడ తిరిగిపోలేదు. కొన్ని ట్రాము బండ్లు మాత్రము, ప్రజలు లేక నడచెను. ఎచ్చట చూచినను లాఠీలతో పోలీసువారును, కత్తులతోడ గూర్ఖా సిపాయిలను కానవచ్చుచుండిరి.

సత్యాగ్రహము—అల్లరులు

కాలేజి స్క్వేరువద్ద ట్రాము లైనుమీద విద్యార్థులు పాటకొనగ, సత్యాగ్రహము సలుప మొదలిడిరి. పోలీసువారువచ్చి వీరిని తరిమివేసిరి. ప్రజలలో కలతగలిగి గుంపులు గుంపులుగా వీధులలో గుమిగూడిరి పోలీసువారు అనేకుల కాంగ్రెసు వాలంటీరులను అరస్టు చేసిరి. ఇది కలతి వృద్ధిచేసెను. మరి కొంత అల్లరులు జరిగెను. కాలేజి స్క్వేరువద్ద అనేకమంది, ప్రజలు వీధి ప్రదక్షిణులు సమావేశమాయిరి తుంటలగులు రాళ్లు రువ్వజొచ్చిరి. పోలీసువారు సమావేశమున లాఠీలతో చెదరగొట్ట ప్రయత్నించిరి. అనేకమంది కాంగ్రెసు వాలంటీరులకు దెబ్బలు తగిలెను. అచ్చటికి వచ్చిన పోలీసు కమిషనరుకుకూడ నొకచిన్న దెబ్బతగిలెను.

న్యాయవాదులు

న్యాయవాదులుకూడ శాంతముగ హర్తాళ్ జరిపిరి. కోర్టు గదులు, ట్రైబ్యునలు ఖాళీగా నుండెను. సేనుగుప్త, సంతోషకుమారబాసు, వారి కేసుల విచారణ యున్నను కోర్టుకు రాలేదు.

రాష్ట్రీయ కాంగ్రెసు సంఘ కార్యదర్శియగు కిరాన శంకరరాయిగారిని అరెస్టు చేసిరిగాని వెంటనే విడుదలచేసిరి. ప్రెసిడెన్సీ, స్కాటిష్షు, కాలేజి లన్నియు మూయబడెను. జిల్లాలనుండి వచ్చు వార్తలవలన అక్కడకూడను అన్ని చోటులను హర్తాళ్లు జరుగుచున్నట్లు తెలియుచున్నది.

సభలు

సాయంత్రము నాలుగు స్థలములలో మహాసభలు జరిగెను. ప్రతిచోటను సైమను కమిషను బహిష్కారమును ధృవపఱచుచు, హర్తాళ్ విషయమున పోలీసువారి చర్య నిరసించుచు తీర్మానములు జరిగెను.

౧౭౦ అరెస్టులు-౧౦ మంది గాయపడిరి

రాత్రివఱకు, విచారణ సలుప, మొత్తముమీద ౧౭౦ అరెస్టులు గావింపబడెననియు, ౧౦ మంది గాయపడిరనియు తెలిసినది. దెబ్బలు తగిలినవారిలో కొందఱికి చిత్తరంజన ఆసుపత్రిలో చికిత్స జరుగుచున్నది

బొంబాయి హర్తాళ్లు

ఫిబ్రవరి మూడవ తేదినాడు బొంబాయి హర్తాళ్లు జయప్రదముగా జరిగెను. నాయకులు ఊరేగింపులతో మహా విచిత్ర ప్రోత్సాహయుతముగ తిరిగిరి, "సైమను వెనుకకు పొమ్ము" అను కేకలు మిన్నుముట్టెను. విద్యార్థుల హైకోర్టుచెంత గుంపుగా నిలబడిరి. పోలీసువారు కొందరిని లాఠీలతో మోదిరి. కమిషనువారు వాకనుండి దిగగానే, ఆ గుంపువారు బిగ్గరగా వారికి కష్ట నిష్ఠురముల తెలుపు నొక విధమగు ప్రతిధ్వనించుకొనిరి.

నాడు బొంబాయి నిర్జన ప్రదేశమయ్యెను. సాయంకాలము చౌపాటీయందు సర్ చిమన్లాల్ సెతల్వాడ్ గారి యధ్యక్షతలో ఏబదివేల జనులకన్న నెక్కువగా నుండు జనముతో నొకసభ సమావేశమయ్యెను. బీ, జి దేసాయి, సర్ పురుషోత్తమదాస్ బి. జె. జయకరు, మౌలానా మహమ్మదలీ, శ్రీమతి సరోజినిదేవి, నారిమాన్, ప్రభృతులు మున్నగు వారు కమిషను బహిష్కారముగూర్చి ఉపన్యాసము లిచ్చిరి. చివరకు అచ్చటకూడిన ఆ ౫౦ వేల జనులు ఏక గ్రీవముగా కమిషనును బహిష్కరించ నిశ్చయించిరి.

సైమన్! ఇస్లాము మతమును స్వీకరించుమా

అంజుమన్ ఇషాఅత్ ఇస్లామ్ సంఘ కార్యదర్శిగారు రాయల్ కమిషన్ అధ్యక్షులగు సైమన్ గారిని మహమ్మదీయ మతమును స్వీకరించుమని నొక తంతివార్త పంపినట్లు తెలియుచున్నది.

వివిధ పట్టణములందు హర్తాళ్లు

హరిద్వార్, బిజాపూరు, జాలంధర్, కోకినాడ, నాగపూర్, హింగణ్‌ఘాట్, జబ్బల్పూర్, నాసిక్, డాకా, అజ్మీర్, సిటర్, హైద్రాబాదు (సింధు) గుజరాతు, లాహోర్ పంజాబ్, నాడియాడ్ ఢిల్లీ మొదలగు పెక్కు చోట్ల మున్నగు స్థలములందు ఫిబ్రవరి ౩ వ తేదిన హర్తాళ్లు జరిగెను. కమిషన్ బహిష్కార తీర్మానములుకూడ ఆమోదింపబడెను.

భారత శాసనసభ సమావేశము

ఢిల్లీ, ఫిబ్రవరి ౧ తేదీని ౧౧ గంటలకు భారత శాసనసభ సమావేశము ప్రారంభమయ్యెను. గౌ. వి. జె. పటేలుగారు అధ్యక్షత వహించిరి ప్రేక్షకుల సంఖ్య అధికముగ నుండెను. నూతన సభ్యులు రాజభక్తి ప్రమాణము గైకొని తమ స్థానములందు కూర్చుండిరి. ప్రశ్నోత్తరములు ఒక గంట కాలము పట్టెను. పిమ్మట సర్. బేసిలు బ్లాకెటుగారు రిజర్వు బ్యాంకి బిల్లును సర్ జార్జి రేయినిగారు ఉప్పింగు అక్టు సవరణ బిల్లును ప్రవేశపెట్టిరి.

అధ్యక్షులగు పటేలుగారు నూతనరిజర్వు బ్యాంకు బిల్లు ప్రతిపాదించుటకు బ్లాకెటుగారికి అనుమతి నొసంగలేదు. ప్రాతబిల్లు ఉపసంహరించు కొనకుండ క్రొత్త బిల్లు ప్రవేశపెట్టుట అసందర్భముగ నుండుననియు, సభాసాంప్రదాయమునకు విరుద్ధమనియు ఆక్షేపించిరి.

స్టేటు కౌన్సిలుసభ

ఢిల్లీ, జనవరి ౩౧ తేదీని ౧౧ గంటలకు స్టేటు కౌన్సిలు సభ సమావేశమయ్యెను

సర్ ఫిరోజిసేత్నా, మౌల్వీ అబ్దులుకరీం, లాల రామశరణదాసు, దర్బు, ఎ గ్రీగార్డు అధ్యక్షక వర్గపు సభ్యులుగ గవర్నరు జనరలుగారిచే నియమింపబడిరని అధ్యక్షుడు ప్రకటించెను

ప్రభుత్వ కార్యక్రమము

ప్రభుత్వ కార్యక్రమము ప్రారంభము కాగానే స్వరాజ్య పక్షమునకు చెందిన నలుగురు సభ్యులు సభను వదలిపోయిరి

సేనాధిపతుల సర్ విలియం బర్డువుడ్ గారు కేడిటోరియలు పోర్సు సవరణబిల్లును ప్రవేశపెట్టిరి సైమన్ కమిటీవారి నివేదిక ననుసరించి రాష్ట్రములందును ప్రత్యేకముగ నగరములందు నొకక దళములను ఏర్పరచి శిక్షణ నొసంగుటకు ఈబిల్లు ఉద్దేశించుచున్నది.

పిమ్మట అక్లిలియారి పోర్సు సవరణబిల్లు నొకదానిని సేనాధిపతిగారే ప్రతిపాదించిరి.

ఈరెండు బిల్లులపై ౭ వ తేది చర్చ జరుగును.

సైమను ప్రభృతులు ఢిల్లీచేరుట

ఫిబ్రవరి ౫ సయమును కమీషను సభ్యులు సాయంకాలము ౫-౧౫ గంటలకు పంజాబు ఎక్స్ప్రెస్ వంకు ఢిల్లీకి వచ్చిచేరిరి వారు ఢిల్లీకి ఎప్పుడు వచ్చునది యును ప్రజలకు తెలుపకూడదని పోలీసువారు ప్రభుత్వమువారు ఉద్దేశించిరి. కాని అది సాగలేదు. సాయంకాల మగునప్పటికి ప్రజలనేక గుంపులు గుంపులుగ స్టేషనువద్ద చేరియుండిరి. మార్గమునందంతయు పోలీసువారు కాపలాయుంచబడిరి.

సమయముగ ౫-౪౦ గంటలకు పంజాబు ఎక్స్ప్రెస్ వచ్చెను. బండి స్టేషనుచేరగనే "తిరిగి పొమ్ము సయమను" అనియు, మహాత్మా గాంధికి జే అని స్టేషను అవరణము నలువైపులనున్న ప్రజలు పెద్దకేకలు వైచిరి.

పిమ్మట కమీషనరులు వెస్టరను హోటలునకు వెళ్లసాగిరి. దారియందు ఇరుప్రక్కల ప్రజలు నిలబడియుండిరి. "తిరిగి పొమ్ము సైమను" "భారతీయులకు ఈకమిషను అక్కరలేదు" అని అట్టలపై వ్రాసి పట్టుకొని మిద్దెలలో తగిలించుకొనియుండిరి. ఈ అట్టలు సైమను ప్రభృతులకు కనుపడ కూడదను ఉద్దేశముతో పోలీసువారు గట్టిముగ ప్రజల యొద్దకట సీలుచుండిరి. కాని ఈ అట్టలను కర్రలకు తగిలించి పైకెత్తి పట్టుకొనిరి.

ఇందూరు మహారాజుగారు

మిల్లరుకన్యను హిందూ మతములో చేర్చించుటకు ఇందూరు మహారాజాగారు విఫలులైనందున వారి రువురిని మహమ్మదీయమతము స్వీకరింపగోరుచు పంజాబు మహమ్మదీయ సంఘమువారు లాహోరునందలి యొక దేశభాషా పత్రిక యొకటి ప్రకటించుచున్నది. ఈ వార్త బొంబాయిలోను, పూనాలోను యెక్కువగ వ్యాపించుటచే శివాజి మహారటా మిషను వారు (మతాంతరీ కరణమునకు పూనుకొనిన మహారాష్ట్ర సంస్కర్తలు) మహారాజాగారికి తంతివార్త నంపిరి. మిల్లరు కన్యను మహారాష్ట్ర సంఘమునందు చేర్చుకొనుటకు అనుమతి నొసంగుమని వెంటనే జబాబు పంపుమని గోరిరి. మహారాజాగారు పూనాలోనున్న యీ సంఘమువారితో ఉత్తర ప్రత్యుత్తరముల జరుపుచున్నారట. సత్యశోధక సమాజమువారును, బ్రాహ్మణేతర సంఘమువారుకూడ ఇట్లే తంతినంపిరి.



సంఘ దౌర్బల్యము

ఇండూరు మహారాజుగారు మనదేశ సంస్థానాధిపతులలో ప్రధానులైరి. వీరికదివరకే యిద్దరు భార్యలున్నారు. ఇంతటితో నిలువక వారు అమెరికా కన్యను వివాహమాడ నెంచినారు. క్రైస్తవ న్యాయానుసారముగా నొక పురుషుడొక స్త్రీకన్న నెక్కువగా స్త్రీలను వివాహమాడరాదు. కాని హిందూ, మహమ్మదీయ మతములలో నిట్టిదెంతవరకైనను సాధ్యమై యున్నది. కావున మహారాజుగారు ఈ అమెరికా స్త్రీని హిందూమతములో చేర్చి మూడవ వివాహమును గావింప నిశ్చయించిరి.

హిందూ సంఘములో నెవ్వరును నీస్త్రీని శుద్ధిచేసి హిందువుగా చేయ సమ్మతింప మిచే ముసల్మాను సంఘమువారు వీరివురిని ముసల్మానులను జేసి వివాహము చేయుట కంగీకరించిరట. ఈవార్త కొండటి హిందువులను రుచించ కయ్యెను. తమ మతముయొక్క జనాభాలో వృద్ధిఅగుట తగ్గిపోవునని భీతిచేసి మహారాజుగారికి తమ భావి వధువును హిందూ స్త్రీనిగా మార్చెదమని మాటిచ్చి యుండినారు.

ఈ వార్తలను జూచిన సత్యాన్వేషణ పరులకు విచారము కలుగక యుండదు. నేడు ప్రపంచములో మతములన్నియు సంఖ్యను వృద్ధిచేయ గోరుచున్నవి గాని ప్రపంచమును వృద్ధిచేయ గోరుట లేదు. ఈ కన్యకామణియే ప్రధానము కల్గినది. మతాంతరము స్వీకరించుచున్నదే కాని క్రైస్తవ మతము నన్న హిందూ మతములో విశేషములున్నవని యెంచి మత స్వీకారము చేయుట లేదు ఇట్లు చేయుటవలన నామెకు ఘనమైన మతముగా కూడ బోధ కాలేదని విశదమగును.

...గా హిందూ మహమ్మదీయులు మత ద్వేషముతో శాశ్వతముగా పోటీలు కలిగి యుండుట యుభయ సంఘములకు నష్టదాయకముగానున్నది. సంఘము యొక్క వృద్ధి కావలయునని మతములోని లోపములను బాపికొని పెంపొందించు కోవలెనే కాని లోకములను మతములో వృద్ధిచేయ కూడదు.

ఆంధ్రోద్యమము

ఈ రాష్ట్రీయాంధ్ర మహాసభ ఆంధ్రోద్యమమును గురించిన విషయములు వేరుచో ప్రకటింపబడినవి. నిజాం రాష్ట్రాంధ్రులలో నిరుత్సాహము సరిపడవసరమేమియు గనబడదు. న్యాయబద్ధులై సంఘాభివృద్ధికి మార్గదర్శకులగు సత్యములు నెవ్వరును ప్రతిఘటింపజాలరు. ఉన్నత న్యాయస్థానపు తీర్పు యిప్పుడింతకును తెలిసిన విషయము అట్టిచో వాఙ్మయాభివృద్ధికిని, సాంఘికాభివృద్ధికి విప్రభుత్వోద్యోగులు ఆటంకములు కలిగింప నేరరు. కొంత కాలముక్రిందట హైదరాబాదులో జరిగిన హిందూ సాంఘిక మహాసభలో నాంధ్రులు చాలకొలదిగా నుండియుండిరి. దీనివలన మనము మహారాష్ట్ర సోదరులకన్న వెనుకబడి యున్నారమని విశదమగును. కావున నికముందైనను మన మీలోపములను బాపుకొన వలయును. రాష్ట్రీయాంధ్రు లందరును ప్రశస్తవహింతురు గాక!




సైమను కమీషను

౫ లండనులో పత్రికలు ఇట్లు ప్రకటించుచున్నవి — ఇండియాలో సైమను కమీషనును బహిష్కరింపవలెనని తీర్మానించిరి. చిన్నరాష్ట్ర ఢిల్లీ సామ్రాజ్య సభాసభ్యులు రెండు మూడు సర్ జాన్ సయిమను గారికి లేఖ వ్రాసిరి.

వాగ్దానము చట్టవిరుద్ధమైనదా?

వాగ్దానము చట్టవిరుద్ధ మగునను సంగతి ఈ విషయముపై హైకోర్టువారి విర్ణయము కొరకు పంపదలచినారు. మూడవ తేదీగాగా హైకోర్టులో కేసు దాఖలు చేయబడును. పరివారు వారకాల్ విషయమున రావలసిన కలిగిన నష్టము ఇబ్బందిని పరిష్కరింప ప్రయత్నము లేదు. వారిపై చట్టప్రకారము అధికారులు తెలుపవలసినది.



స్థానిక వృత్తాంతములు

ఉద్యోగము

ఆర్థిక శాఖా మదద్గారగు శ్రీనివాస రావుగారు ఉద్యోగ కాలము ముగియగా సంవత్సరము ౬ నెలల కాలము నుండి పెన్షను బడసిరి.

మక్కా మసీదు శాల సహాయము

మక్కాలోని మదరసా సోలతియా యొక్క భవనములు శిథిలములై యుండి అట్టి నిర్మాణముకై హి॥ హ॥ శ్రీ ప్రభువుగారు ౫౦ వేల కల్దారు రూపాయిలు విరాళ మొసగినారు.

ప్లేగు విషయమున నోటీసు

ప్లేగు కమిషనర్ గారిట్లు ప్రాయుచున్నారు ఏప్రిలులో (సెంబిల్లా ప్లేగు తక్కువగా కనబడుచున్నదో అచ్చటికి జనులు సెలవులకై వచ్చుచున్నారు అందువలన మరల అచ్చట ప్లేగు వృద్ధియగు చున్నది హైదరాబాదులో అన్ని స్థలములు ప్లేగుతో పిడితము న్నది. కావున బయటికి సెలవులండి గాని యితర స్థలములకు పోయి యుండినవారు కాని మరల తిరుగి పోట్లను ఇవ్వబడిన ప్లేగు కమిషనర్ గారి కచ్చేరిలో సెలవు పొందకిది రాగూడదు. అట్లు వచ్చినవారిని ఖొజ్దారీ చట్టముక్రింద శిక్ష చేయబడును.

ధర్మార్థ ౩ ౯ తేదీవరకు హైదరాబాదులో ౧౧౧ మంది ప్లేగు తగిలినందున ౧౧౧ మంది చనిపోయినారు.

ఆగాఖానుగారి విరాళము

హిజ్. హై. ఆగాఖానుగారు హైదరాబాదులోని ఉర్దూ భాషాభివృద్ధి సంఘమునకు ౧౦ వేల రూపాయిల విరాళ మిచ్చుటకు వాగ్దత్తము చేసినారు.

నైజామువారి ఉదార స్వభావము

మహాఘనత వహించిన శ్రీ శ్రీ నైజాము ప్రభువుగారు ఇంగ్లాండులోని నైజాము మసీదు నిర్మాణార్థమై ౫ లక్ష రూపాయిల విరాళ మొసంగిరి.

దిల్దారుకు సెలవులు

గత సెప్టెంబరునుండి ఈ సంవత్సరము ఖాన్ బహద్దూర్ నవాబ్ మహాబూబ్ జంగ్ బహద్దూర్ వారికి సెలవులు, ఇతరులకు, వారివారలు కొనసాగ వలయునని శ్రీవారి ఫర్మానా వెడలినది

క్రెంచిగారు

భూమ్యాదాయ శాఖా మంత్రులగు కర్నల్ క్రెంచిగారు దీర్ఘ సెలవుపై స్వస్థానమగు ఇంగ్లాండునకు వెళ్లనున్నారని మష్రికే దక్కన్ తెల్పుచున్నది

నిజాం క్లబ్

గత గురువారము నిజాం క్లబ్బునందు సర్ హైదరిగారికి ఒక విందు ఒసగబడెను. ఆ సందర్భమున నవాబు నిజామత్ జంగ్ గారు హైదరీగారిపై ఉపన్యసించిరి. దేశమునందు నిర్మింపబోవు మసీదునకు రాష్ట్రీయ ఉన్నతోద్యోగులు మొదలగువారు ఇచ్చినట్టి ఆయుధములు [illegible] ఆ నిజాం రాష్ట్రమున మహారాజా సర్ శ్రీ కిషన్ ప్రసాద్ బహదూర్, నవాబు సర్ [illegible] బహద్దరుగారు [illegible] వేల రూపాయిలు విరాళమొసంగినట్లు తెలిసినది

మద్రాసు హడ్తాల్

దుండగీండ్ర అల్లరులు—కాంగ్రెసు వారిపై దౌర్జన్యము
పోలీసువారు తుపాకులు కాల్చుట

(స్వకీయ విలేఖరి)

౧౨వ తేది కాంగ్రెసు ఆజ్ఞానుసారము ప్రభుత్వము వారికి తమ జవాబు చెప్పుటకై మద్రాసు నగరమునందు హడ్తాలు జరుపబడినది. ఏవో కొన్ని యూరోపియను దుకాణములును, ముసల్మానుల దుకాణములు తప్ప అన్ని దుకాణములు మూసివేయబడెను. [illegible] వారొక్కట్లు మూసివేసి [illegible] కట్టివేయ [illegible] ఎల్లప్పుడు జనుల చేతను, అగ్ని విధముల [illegible] పట్నము అనాడు తెల్లటోపీలతో నిండియుండెను. అక్కడక్కడ కొన్ని గృహముల పై జాతీయ పతాకమును, నల్లని జండాయును ఎగురుచుండెను. కాంగ్రెసు వారు [illegible] బహిష్కారము [illegible] వారి ఆజ్ఞానుసారము [illegible] యూరోపియనులు మాత్రము మోటారుల పై తిరుగుచుండిరి. మెయిలు, జస్టిస్, తప్ప తక్కిన పత్రికా కార్యాలయములు మూసివేయబడినవి. పాఠశాలలు, కళాశాలలు చాలవరకు మూసివేయబడినవి. తెరిచియున్న కళాశాలలు మాత్రము విద్యార్థులు చాల [illegible] మూసివేయబడెను. [illegible] కాలేజి ౨౧౦ విద్యార్థులలో ౧౩ మంది మాత్రము ఆనాడు జరుగుచున్న పరీక్షకు హాజరైరి.

అల్లరి ప్రారంభము

ఉదయము తొమ్మిది గంటల వరకు హర్తాళము శాంతియుతముగ జరిగినదని చెప్పవచ్చును. [illegible] బహిష్కార సంఘము వారాజ్ఞాపించినను అప్పుడు కొందరు [illegible] తుంటరులును, [illegible] నుండి వచ్చుచున్న ట్రాం బండ్లను నిలుపుటకై ప్రయత్నించిరి. [illegible] ట్రాం [illegible] బండ్లు చేసిరి [illegible] ట్రాం బండ్లకు నష్టము కలిగించిరి. [illegible] ఖాళీ ట్రాం బండ్లు తిరిగినవి. [illegible] వీధుల గుండా తిరుగుచు [illegible] ఈ లోపల [illegible] తుంటరులును. కలియుటచే ఆ పరిసరమున గొప్ప జనసమూహము చేరెను. ఈ [illegible] తెరచియుంచిన [illegible] మూసివేయుటకు [illegible] మూసివేయ [illegible] కొందరు బట్టలు [illegible] తుపాకులు [illegible] జనసమూహము నుండి [illegible] అద్దములు, [illegible] గాయపడెను. అంత పోలీసు వారి [illegible] నుండి కొందరిని అరెస్టు చేసి పోలీసు [illegible] వారి వెంటనే [illegible] అల్లరి చేయసాగిరి. ఈ సంగతి తెలియవచ్చుటచే అంతలో పోలీసు [illegible] కమిషనరు [illegible] జనసమ్మర్దము [illegible] ప్రయత్నించుచుండగా [illegible] కమిషనరుగారికి [illegible] గట్టిగా [illegible] తగిలెను. కొందరు పోలీసు [illegible] ఎల్లప్పుడు [illegible] కాంగ్రెసు [illegible] కూడ [illegible].

పోలీసువారు తుపాకులు కాల్చుట

సుమారు పదకొండు గంటలకు సరిగ అయిదారు వేల మంది హైకోర్టు కడ చేరి, మీదు హైకోర్టులో నున్న వారిని [illegible] పలుచున్న వారిని పోకుండుటకును, [illegible] ప్రభుత్వ వకీలగు మాక్స్వెల్ అను వారు పోవుచుండ నడ్డగించుట [illegible] మోటారుకు [illegible] మగ్గురికి తీవ్రమగు గాయములు తగిలెను. [illegible] బండిని ఆటకాయించి మోటారు బండిని తగుల బెట్టిరి. వకీలు గారు తప్పించుకొని హైకోర్టులో చేరిరి. హైకోర్టు న్యాయమూర్తులును, పోలీసు [illegible] హైకోర్టు [illegible] ఈ జనసందడి [illegible] చూచుచుండిరి. [illegible] పోలీసు వారి పైరాళ్ళ [illegible] పోలీసు కమిషనరు గారికి దెబ్బలు తగిలెను. అంతట పోలీసు వారు జనసమూహముపై తుపాకులు పేల్చిరి. దానివలన ఒకడు వెంటనే మరణించెను. అయిదుగురికి తీవ్రమగు గాయములు తగిలినవి [illegible] తుపాకి [illegible] కాల్పులు [illegible] పోలీసు వారికి [illegible] హైకోర్టు [illegible] న్యాయమూర్తులు [illegible].

ఉదయము [illegible] విద్యార్థులు [illegible] ప్రోత్సహించుట చేతను, [illegible] ప్రయత్నము [illegible].

తుంటరుల దౌర్జన్యము

సాయంత్రము ౫ గంటలకు తిలకుఘాటునందు బహిరంగసభ ఉండెను. దానికి [illegible] పోవుచుండగా దారిలో దుండగీండ్రు [illegible] జనులను [illegible] రాళ్లు [illegible] దెబ్బలు తగిలినవి. సభకు [illegible] మరలిపోయిరి. నాలుగు గంటల [illegible] కాంగ్రెసు నాయకులు [illegible] సభకు పోవుచుండ [illegible] తుంటరులు [illegible] రాళ్లు [illegible] ఇట్టి దౌర్జన్యము జరిగినను [illegible] సత్యమూర్తిగారు, [illegible] కాంగ్రెసు [illegible] గాయములు [illegible] చరిత్ర [illegible] శ్రీ ప్రకాశం పంతులు [illegible].

బ్రాహ్మణుల [illegible]

[illegible] ప్రత్యేకముగ బ్రాహ్మణులను, [illegible] బ్రాహ్మణులలో నుండి [illegible] బ్రాహ్మణుల గృహములపై రాళ్లు విసరుచుండెను. [illegible] ఎంతో జరిగిన [illegible] పోలీసు వారు కొందరు తుంటరుల అరెస్టు చేయుటచే ఈ అల్లరి తగ్గిపోయెను.

సైదాపేట [illegible]

నగరములోని అన్ని ప్రాంతములలోకి [illegible] మాత్రము [illegible] అల్లరి [illegible]. హర్తాళము శాంతముగ జరిగిపోయెను.

[illegible] నాశము

ఈ నగరము [illegible] హర్తాళము [illegible] (౧) ప్రభుత్వ పక్షము వారి ప్రచారము. (౨) పోలీసు వారు తగిన శ్రద్ధ [illegible]. (౩) బహిష్కార పక్షము చేరిన కొందరు [illegible] ధర్మము [illegible] ముసల్మానులు, కొందరు హిందువులును, బహిష్కార సంఘము వారి [illegible] దౌర్జన్యము చేయుటకును, తుంటరులను [illegible] ఈ [illegible] పోలీసు వారు [illegible] తుంటరులు [illegible] బహిష్కార సంఘము వారు [illegible] కొందరు [illegible] హర్తాళము [illegible] తెరచియున్న అంగళ్లు [illegible] ట్రాములను [illegible] కొందరు హర్తాళము [illegible] జనసమూహము [illegible] "మహాత్మాగాంధీకి జై" "వందేమాతరం" అని [illegible] తుంటరులు [illegible].

పై కారణముల వలన మద్రాసు నగరము ౧౨వ తేది [illegible] ఎందరికో దెబ్బలు [illegible] స్వల్ప నష్టములతో [illegible] ౧౨వ తేది [illegible] కార్యములు [illegible] శాంతి [illegible].

౧౨వ తేది శాంతియుత హర్తాళము జరిగిన [illegible] భారతదేశ [illegible] హర్తాళము [illegible] దౌర్జన్యము [illegible].

గ్రామ సమాచారములు

నల్లగొండ

(స్వంత విలేఖరి)

[illegible]

[illegible]

[illegible]

[illegible]

కేంద్ర సంఘ వార్తలు

[illegible]

హైదరాబాదు బజారు ధరలు

[illegible]

[illegible]

[illegible]

[illegible]

కోహాపురం

(స్వంత విలేఖరి)

[illegible]

స్వదేశి మంత్రము

మరువకుడు

[illegible]

నిజాం రాష్ట్రములోని

ఆంధ్ర వార్తాపత్రికల పక్షమున

ఒకమాట

(ఒకరు)

గోలకొండ పత్రిక యొక్క (౭౮) సంచికలోని (౩) పుటయందు „ఒక్కమాట పత్రికాధిపతులకు” అను శీర్షికతో వెలువడిన వ్యాసమును చదువ నవకాశము కలిగినది.

ఈ వ్యాస రచయిత ఎవరో ఇవ మధ్యముని చెప్ప జాలను గాని, వీరు ఉత్సాహ వంతులని ఆంధ్ర యభిమానులనియు, దేశాభిమానులనియు, బహుశః పట్టభద్రులై యు నాతలంపు ఈ నాతలంపు, యదార్థము, సరికాకపోవచ్చును. కాకపోయినను, మన రాష్ట్రములోని పత్రికలందలి లోపములను ఇప్పుడు చూపుబడియే కాక ముందును ఈ పలుగిరి, తెలుగు పత్రిక గోలకొండ మాకు పత్రికలను మాదుచుండునట్లు వాగ్దానము చేయుచున్న మా సోదరుని దేశసేవా తత్పరత్వమును నేను హృదయ పూర్వకముగ నభినందించుచున్నాను.

కాని ఈసందర్భమున మా విమర్శక సోదరునకు కొన్ని సంగతులు తెల్పుట నా యుద్దేశము. నిజాము రాష్ట్రములోని ఆంధ్ర దేశమున పత్రికలారంభిమై 10 సంవత్సరములకంటె ఎక్కువ కాలేదు. నలుగిరి తెనుగు పత్రికలు రెండును జిల్లాలనుండి వెలువడుచున్నవి. ఒక్క గోలకొండ మాత్రము నగరమునుండి. ఈ రాష్ట్రములో నాంధ్ర భాషకుగల అప్రాధాన్యత సర్వజన విదితము. ధనవంతులగు నాంధ్రులలో పత్రికా పోషణము చాల సన్నగిల్లి యున్నది. బ్రిటిషు ఆంధ్రదేశములోని పోషకుల ప్రయత్నముల జూచి ఇటీవల ఇచ్చటి యాంధ్రులకై కార్యములకై ముందడుగిడిరి. ఇట్టిస్థితిలో వీరి నింత తీవ్రముగ విమర్శించి నిరుత్సాహ పరచుటగ తూలనాడుట చాలా చింతనీయము.

విమర్శకులు చూపిన లోపములలో ననేకములు, ఎక్కువ విజ్ఞాన దశయందున్న ఉత్తర సర్కారుల పత్రికలందును మద్రాసు పత్రికలందునుకూడ గలవు. వీర్యబంధు, బీజబంధు, కామశాస్త్రము మున్నగువాని ప్రకటనలు వాని యందును గలవు కొన్ని మాసముల కొక సంచికను ఏదో ఆలస్య కారణమున ఒకటికంటె మించిన సంచికలుగా అచ్చువేయుట మేము చూచుచున్నాము. ఏదేని యొక పత్రికలో ఒకరే పలు వ్యాసములు వ్రాయుట ఎట్టి దోషమో మాకు బోధపడుట లేదు. కొన్ని పత్రికలు ఒకనివలన వ్రాయబడునవే యుండునని విద్యార్థులగు మా విమర్శక సోదరులు ఎరుగక యుండరు. ఇదిగాక విమర్శకులు పొల్పడిన యితర విషయము లనేకములు గలవు వానినిగూర్చి చెప్పిన సంగతులు యదార్థమే కాని విద్యా విషయములందు సాధారణముగ వెనుకబడి యున్న ఈ రాష్ట్రమునందు, నిర్భయముగా దేశసేవకులగు పత్రికాధిపతుల విషయమున నట్టి భాష నుపయోగించుట మాకు సంతాపము కలిగించుచున్నది.

„తెలివి మాలిన రిపోర్టు వ్రాయటమేమని చీ ఛీ యని స్వేచ్ఛగా పత్రికను ప్రకటించువారు „పత్రికా కోశికాలు చూస్తే వారికిఅక్కర కలగదని కావలెనని ఎవరికినా విధారణ చేస్తారు” „సంకేతమాలిన, తెలివితక్కువ వ్యాసాలు” „చదరాదనదగు, పనులేని వ్యర్థము” „ఇట్లాంటి పత్రికలు పాయిఖానాలో పెట్టవలసే అఘాయిక పాకశాస్త్రరహస్యం” „ఘనుడు ప్రయోగించు లేదు, వ్యాసాలు వ్రాసేవారు లేరు, చదివేవారు లేరేమో” „ఈ వెలువడిన దెందుకు” „బ్రిటిషు ఇండియాలో దీన్ని చూచే దిక్కులేదు” మున్నగు వాక్యములు విమర్శకులు తలంచి చూచి, మరల ఆలోచింతురు గాక!

ఉత్సాహవంతులగు మా విమర్శక సోదరుని యందు నాకు గౌరవము కలదు. వారు తమ దేశమునకు ముందు చేయుచున్న సేవయందునాకు సంపూర్ణ విశ్వాసమున్నది. వారి విమర్శల వలన నా సానుభూతి యున్నది. కనుకనే వారికి విషయమును నా భావములను తెలుపదలంచి ఇట్లు చేయుచున్నాను

ఇప్పుడు మన రాష్ట్రములో వెలువడుచున్న పత్రికల ప్రకటనమునకు స్వయముగా దేశసేవ చేయుటయే ఉద్దేశమే కారణమైనను, వానికి వారును గల సంబాధములు బట్టి—స్వార్థ రహితముగు సంబంధము బట్టి—నేనువిశ్వాసముగ నమ్ముచున్నాను. మా విమర్శక సోదరులు తమ వాక్య తీవ్రతను కొంత తగ్గించుకొందురు గాక యనియు, పత్రికాధిపతులు విమర్శకు లొసగిన సందేశమును గ్రహించి లోపములు, శక్తి కొలది దిద్దుకొందురుగాక యని యుక్తవాక్యములతో సవినయముగ ప్రార్థించుచున్నాను

విశేషములు

రైల్వే

రైల్వేలకు ప్రతిసంవత్సరము అపారమగు ఖర్చు తగులుచుండును. ఈ నష్టములకు కారణము ఒక్కొక్క దేశములో ఒక్కొక్కవిధముగ నుండును. ఇంగ్లండులో మంచుగడ్డల వలన వ్యయము కలుగుచుండును. గ్రేట్ వెస్టర్న్ రైల్వే కొన్ని సంవత్సరముల క్రిందట ౫౦ లక్షల ౬౦ వేల రూ॥ ఒక మంచు వానతరువాత రైల్వే లైనుమీది మంచును తీయుటకు వెచ్చించెను. ఆఫ్రికాలోని "కేప్ కైరో" లైనుకు సింహములు, ఏనుగుల దండుల వలన నష్టము గలుగుచుండును. అమెరికాలో మిడతలదండునుండి రైల్వే లైనును సంరక్షించవలెను. అర్జెంటైనులో ఒక విధమగు గడ్డి రైలుపట్టాల మీద పెరుగకుండా, ఎండినగడ్డి గాలిచే కొట్టుకొనివచ్చి అడుగుల ఎత్తున పడకుండ, మైళ్ళకొలది ఉక్కుదడి నిరు ప్రక్కల కట్టియున్నారు.

చేపలే దీపము

ఉత్తర అమెరికా సముద్ర తీరములలో మిక్కిలి చమురుగల ఒక విధమగు చేపలు లభించును. అచ్చటి ఆదిమవాసులు చేపల మధ్యగుండా యొక వత్తిని దూర్చి వెలుతురుకై పైనవున్న వత్తిని కాల్చుదురు.

అఖండజ్యోతి

వాషింగ్టను సెల్లీయను నగరమున (అమెరికా) విమానికులకు దారిచూపు నిమిత్తము ఒక అద్భుతమగు జ్యోతిని స్థాపించియున్నారు. దీని కాంతి కిరణమొకటి ౧౩౦ కోట్ల పైనవు వత్తులకాంతి కలిగి యున్నది. ఇది ౫౦౦ మైళ్ళవరకు గాన్పించును. ౫౦ మైళ్ళ దూరమున నొకడీ వెలుగున వార్తాపత్రిక చదువుకొనవచ్చును.

ప్రాణము రక్షించుగడియారము

ముష్కరుల పాలినుండి పోలీసువారిని రక్షించుటకుగాను జెర్మనీ వారొక ఎలక్ట్రిక్ యంత్రమును కనిపెట్టియున్నారు. అది చేతిగడియారమువలె నుండును. పోలీసు జవానును హానిచేయనెంచి ఒంటిమీద చెయివేయగా ఒక తీవ్రమగు పోటు యాతని కొన్ని నిమిషములవరకు నిశ్చేష్టునిగ జేయును.

౩ వేల సం॥లకు పూర్వమునాటి జీవితము

కాలిఫోర్నియా (అమెరికాలో) యున్న యొక విధమగు తెగవంటి మతమువారు ౫ వేలమందిగలరు. వీరిప్పుడు ఈజిప్టులోని అమార్నయను స్థలమునకు వలసపోయి నివసింపనెంచియున్నారు. ఆధునిక యంత్రములు, దుస్తులు, సామానులు, సదుపాయములు విడిచి ౩ వేల సంవత్సరముల పూర్వమున ఈజిప్టు ప్రజ యేవిధముగ జీవించిరో యటులనే వారు గడపదలచియున్నారు.

మనుష్యుడు పక్షియగుట

రష్యాదేశములో నొక శాస్త్రవేత్త నొక యంత్రమును కనిపెట్టుచున్నాడు. అది రెండు రెక్కలు కలదై యుండును. దానిని శరీరమునకు తగిలించుకొని మనుష్యుడు గాలిలో స్వేచ్ఛగా పక్షులరీతి సంచరింపవచ్చునట.

ఒక పావురము ప్రయాణము

ఒక పావురము ఒక్కొక్క తూరు ఒక నిమిషమునకు ౧ మైలు వేగముతో ౭౩౩ మైళ్లవరకు పోగలదట. కాని కొందరు శాస్త్రజ్ఞులు పావురము ఒక నిమిషమునకు ౧ మైలుకన్న ఎక్కువగానే పోవునని చెప్పుచున్నారు.

అతీతశక్తిగల హైందవుడు

ఒక హైందవుడు బొంబాయిలో విచిత్రమగు శక్తిని చూపించుచున్నాడట. ఈతనికి కాల్చినకత్తిని చేతబట్టుకొనును, విషము త్రాగును, పాములచే కరపించుకొనును. ౧౫ టన్నుల బరువుగల స్టీమరోలరు అతనిపై పోవును. ఇట్టివెన్నియో చేయును.

అఖిలప్రపంచ మల్లయుద్ధము

అఖిలప్రపంచ మల్లయుద్ధ ప్రవీణులగు గామా జిబిస్కో గారలకు ఫిబ్రవరి ౨ సాయంకాలము పాటియాలాయందు నలువదివేల ప్రజల సమక్షములో జగద్విఖ్యాతమగు కుస్తీ పోరాటము జరిగెను. మల్లయుద్ధములకై నానా దేశములనుండి అసమానులును, పాంచాల సింహమును, కదన విజయ మార్తాండుడును అగు సుప్రసిద్ధ భారతీయులగు గామాగారు పోలీషు వీరుడగు జిబిస్కో గారిని త్రుటికాలములో దవలీలగ పడవేసిరి. వీరి మల్లయుద్ధమును వీక్షించుటకై నలువది వేల ప్రజలు హాజరగుటకు తగిన ప్రత్యేక నిర్మాణము నొకదాని గావించిరి. ఆ ప్రదేశమంతయు ప్రేక్షకులచే క్రిక్కిరిసిపోయెను. ప్రేక్షకులలో పాటియాలా మహారాజా, సర్ హార్ కోర్టు బట్లరు, కపూర్తలా మహారాజా, భరతపూరు మహారాజా, నవాబ్ నగరు జాన్‌సాహెబు, లీల్, తొల్పవర్తి గార్లు, షాలాపూర్ మహారాజా, సర్ [illegible] గారును మరియు నితర రెండవ స్వదేశసంస్థానాధీశులు తదితర ప్రసిద్ధపురుషులు గలరట.

నిముసములో చిత్తు

ఇరువురు యోధులును రంగములోనికి దిగి రెండుచేతులు కలిపిరో లేదో ఒక్క నిముసములో భారతయోధుడగు గామా మెరపు మెరసినట్లు శరవేగముతో ప్రత్యర్థిని క్రిందికి లాగుకొనెను. రెండవ క్షణములో జిబిస్కో వక్షస్థలమున గామా ఆసీనుడై యుండెను. క్రిందబడిన పిదప జిబిస్కో కొంతవరకు పెనగులాడి పట్టు తప్పించుకొన ప్రయత్నించెను గాని గామా సింహము వలె పట్టు సడలనీయక తనను మించియుండుటచే కదలలేక పోయెను.

"పులిరా! బాబు!"

పోరాటమందు దిగ్విజయుడైన గామాగారికి భోపాలు మహారాజుగారు రజతగదనొసగి బహూకరించుచుండగా జిబిస్కో గారు నిరుత్సాహముతో స్నానమాడుటకు వెడలిపోవుచు "గామా పులి, యోధుడు" అనుచు పల్కెను.

గ్రంథస్వీకారము

సం. ౭౭ ఆంధ్రవీరులు రెండవభాగము

గ్రంథకర్తలు శ్రీ శేషాద్రి రమణకవులు

ప్రకాశకులు. వెంకటరామ్ అండ్ కో బెజవాడ

వెల ౧-౨ అణా

శ్రీ శేషాద్రి రమణకవులు వ్రాసిన ఆంధ్రవీరుల ప్రథమ భాగమును చదివి యానందించియుంటిమి. ప్రకృత మీగ్రంథమునందు ద్వితీయభాగమును జూడగల్గితిమి. ఇందు మాధవవర్మ, విష్ణువర్ధనుడు, [illegible], కన్నమనీడు, వేమారెడ్డి, హరిహర బుక్కరాయలు, అనపోతనాయుడు, సోమనాద్రి, విజయరాఘవుడు, వీరల చరిత్రములు వ్రాయబడినవి.

చరిత్ర పరిశోధకులైన శ్రీకవులు ఆంధ్రలోకమునకు చిరపరిచితులు. వీరు వ్రాసిన యీ పద్ధతి చాల ప్రశంసార్హమైనది. అనేక ప్రాచీనాంధ్ర వీరశిఖామణులు పూర్వకాలపు చరిత్రకారుల యనాదరణముచే విస్మృతులై కొందరు మాత్రము పండిత మాన్యులైనను తంబాల కథకుల కథలందు జీవించి పామర జనుల నానందింప చేయుచుండిరి. ఇప్పటికిని గాలి తిన్నగా తంబాలవారిపైనే వీచుచున్నది. మధ్యకాలపు నవీన ప్రబంధకవుల కవిత్వముకన్న తంబాన కథల వర్ణనలు సహజముగను రసభరితముగను నున్నవి. మతీయు వానిలో నుత్తమ చారిత్రికాంశములు నిలిచియున్నవి.

మన కవులు వ్రాసిన యీ చరిత్రములు ఆంధ్రజనులకు చాల ప్రబోధకరములు. శైలివిషయములో విశేషముగా వ్రాయ నవసరములేదు. సులక్షణమైన గ్రాంథిక శైలి. ఈ గ్రంథమును ప్రతి ఆంధ్రుడును జదివి యానందించు నవసరములో సందేహములేదు. త్వరలో శ్రీకవులు మూడవ భాగమును ప్రచురింతురుగాక!

నిత్యావసరములు పూర్తి జేయును.


ప్రపంచమున నందరివద్ద సంస్థలను గాక ప్రధమ్ము కమర్షియల్ బండ్లను వసూలించును. జమైకాలోని కింగ్స్టనునందును, బొంబాయిలందును, దక్షిణాఫ్రికాలోని కేపుటౌనునందును. గల వీరి శాఖ వారము ఆస్ట్రేలియా ఇంకా ఇతర ప్రపంచ శాఖలను ఉన్నవి వారిలోకరి చెప్పిన సంగ్రహమే.

బలమైన ఫ్రేములును, స్ప్రింగులును, బలమైన ఇతర భాగములను ఉండుటచే చాలా ప్రసిద్ధమైన కారు అని మోటారు తేలుపవలెను. అందువలన ఇతర రకములు బండ్లకన్న డాడ్జి బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాలా మన్నికైనవి, తక్కువ ఖర్చు గలవి, ఏల చెప్పినను.

ఇతర వివరములు కోరువారు నిరటు తెలుపు గోరువారు, దిగువ విలాసమునకు వ్రాయవలయును.

బొంబాయి సైకలు అండు మోటారు ఏజెన్సీ లిమిటెడ్.

నం. ౨, ౫౩, జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు (దక్కను.)



The Car for Today—and Tomorrow

Dodge Brothers Four supports the contention of leading automotive engineers that the car of the future will be comparatively light and of medium wheelbase.

For it will travel rough roads with greater comfort than other cars of its weight, and forge its way through traffic as no larger car can do with safety.

Dodge Brothers motor has always been noted for economy of fuel and oil but in this new Four with the famous "124" *motor*, oil economy is made more certain by an improved lubrication system and gasoline consumption is reduced one fifth.

DODGE BROTHERS
MOTOR CARS

౨౦ తా॥ — మార్చి వరకు

డెక్కన్ ౫౦ ౧౯౨౨

REG. No. N. 45.

REG. No. M. 2185

గోలకొండ పత్రిక.
ట్రూపుబజారు హైదరాబాదు, దక్కన్.
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధసంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౮

శ్రీయుత

STAMP.

Printed and Published by K. Balakrishna Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.